ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 14 డిసెంబరు, 2024 | పేజీలు : 06

## నేడే జాతీయ లోక్ అదాలత్

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణబాబు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని కోర్టు ప్రాంగణాల్లో నేడు నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసులను పరిష్కారం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి.నారాయణ బాబు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు ద్వేష భావాలను తగ్గించుకొని రాజి మార్గాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. రాజి మార్గమే రాజా మార్గం అని మనసులో నాటుకోవాలని తెలిపారు, దాంతో విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదని అన్నారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే పోలిసు స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని జడ్జి అన్నారు. వివిధ కేసుల్లోని కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జడ్జి పేర్కొన్నారు.

## ఆయిల్‌పామ్ సాగుతోనే అధిక లాభాలు



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** అయిల్ పామ్‌సాగు ఈ సంవత్సరం లక్ష్యాన్ని తప్పనిసరిగా చేరేలా పనిచేయాలని జిల్లా కలెక్టర్ మనుచౌదరి జిల్లా వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాల య సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని అయిల్‌ఫెడ్, వ్యవసాయ, ఉద్యావన శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఇప్పటివరకు 12.200 ఎకరాల్లో అయిల్‌పామ్ సాగవుతుందని, అలాగే 2024—25సంవత్సరానికి 4వేల ఎకరాల లక్ష్యా న్ని పెట్టుకొని ఈ సంవత్సరం 1817 ఎకరాల డిడిలు కట్టించగా అందులో 1020 ఎకరాల్లో మొక్కలు పెట్టడం పూర్తయిందన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అయిల్‌పామ్ సాగుకు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని జిల్లాకు ఇచ్చిన లక్ష్యా న్ని తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. అలాగే అయిల్‌పామ్ కర్మాగారం సైతం వచ్చే ఏడాది మార్చి నెలలోపు పూర్తి అవుతుందన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు రైతులు ఇంటికి వెళ్లి అయిల్ ఫామ్ కలిగే లాభాలు తెలిపి ప్రేరణ కల్పించాలన్నారు. గ్రామాల్లో అయిల్‌పామ్ సాగుకు పెద్ద ఎత్తున ప్రచారం చేయాలన్నారు. పెద్ద భూస్వాములే కాకుండ చిన్న, సన్నకారు రైతులు అయిల్‌ఫామ్ వైపు మళ్లించాలన్నారు. వ్యవసాయ, ఉద్యానవన, అయిల్ ఫెడ్ కార్పొరేషన్ అధికారులు అందరు సమన్వయంతో వందశాతం లక్ష్యాన్ని చేరేవిధంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి రాధిక, ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ పాల్గొన్నారు.

# ఇళ్లు లేని వారికి తొలి ప్రాధాన్యత

### హన్మకొండ కలెక్టర్ ప్రావీణ్య



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** ఇళ్లు లేని వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు లేని వారికి అధిక ప్రాధాన్యత ఇస్తామని కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. శుక్రవారం హసన్‌పర్తి మండలంలోని పెంబర్తి గ్రామంలో ఇంటింటి సర్వేలో భాగంగా ఆకస్మికంగా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. లబ్ధిదారులకు ఇంటి స్థలం ఉండి ఇల్లు లేకుండా ఉన్నవారికి మొదటి ప్రాధాన్యతగా ఇళ్లు మంజూరు చేస్తామని, ఇంటి స్థలం లేని వారికి రెండో దశ మంజూరుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, ఎంపీఓ కట్ల కరుణాకర్‌రెడ్డి, హౌసింగ్ ఈఈ రాజేందర్, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు, చైర్మన్ నాగవల్లి శ్రీనివాస్ ప్రత్యేకాధికారి, ఏపీఓ విజయలక్ష్మి, కమిటీ సభ్యులు జోరుక పూల, తాళ్లపెల్లి రమాదేవి రమేశ్, సొరం సుధాకర్, కన్వీనర్ పరకాల హేమలత పంచాయతీ కార్యదర్శి, కారోబాద్ చాతల్ల సదానందం, ఇందిరమ్మ ఇళ్ల ఇంటింటికి వెళ్లి వారి వివరాలు ఫోన్ యాప్‌లో నమోదు చేసుకొని సర్వే చేస్తున్నారు.

## 26న అన్ని గ్రామాల్లోనూ సమావేశాలు



**ప్రజాపక్షం/వాజేడు:** భారత కమ్యూనిస్టు పార్టీ 99 సంవత్సరాలు ఈనెల 26న పూర్తిచేసుకుని 100వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పల్లె పల్లెలో సమావేశాలు, సంబరాలు జరపాలని శుక్రవారం సిపిఐ ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు అన్నారు. ధర్మారంలో ఆయన మాట్లాడుతూ వాజేడు మండలంలోని అన్ని గ్రామాల సమావేశాలు జరపాలని కార్మిక, కర్షకులు, శ్రామికులు అన్ని వర్గాలు త్యాగాల ఫలితమే సిపిఐ పార్టీ ఏర్పడిందని, సిపిఐ పార్టీ అలుపెరుగని పోరాటాలు ఎన్నో చేసిందని, ఎందరో ప్రాణ త్యాగాల ఫలితంగానే కమ్యూనిస్టు పార్టీ ఏర్పడిందని, అందువల్ల కమ్యూనిస్టు పార్టీకి ఇంకా బాధ్యత పెరిగిందని అందరి సహకారంతోనే ముందుకు సాగుతుందని ఆయన అన్నారు. అలాగే ధర్మవరం చంద్రుపట్ల గ్రామాల కార్యకర్తలతో పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం చేశారు. మండల సహాయ కార్యదర్శి గార రాంబాబు, బొల్లెవెంకటేశ్వర్లు, కొప్పుల శ్రీను, బరిశెట్టి నరసింహారావు, ఆచంటి మణికాంత్,బట్టి సంతోష్, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ‘సిద్దిపేట’లో 37 సెంటర్లు..13,714 మంది

### * ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదు
### * పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు - 144 సెక్షన్
### సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి, పోలీస్ కమిషనర్ అనురాధ





**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** టిజిపిఎస్సీ గ్రూపు2 పరీక్ష నిర్వహణకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ మనుచౌదరి తెలిపారు. టిజిపిఎస్సీ నిబంధనల మేరకు ఈనెల 15, 16 తేదీల్లో జిల్లాలో టిజిపిఎస్సీ గ్రూపు పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 13714 మంది అభ్యర్థులు గ్రూపు 2 పరీక్షకు హాజరుకానున్నారని, ఇందుకు సిద్దిపేటలో 37 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష నిర్వహణకు 39 మంది డిపార్టుమెంట్ అధికారులు, 37 మంది చీఫ్ సూపరింటెండెంట్ , 04 గురు రూట్ అధికారులు, 12 మంది ఫ్లయింగ్ స్క్వాడ్ ఆఫీసర్లు, 576 ఇన్విజిలెటర్లు, 101 మంది బయో మెట్రిక్ ఇన్విజిలెటర్లు నియమించినట్లు తెలిపారు. అభ్యర్థుల సౌకర్యార్థం అన్ని పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్, విద్యుత్ సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. అభ్యర్థులు సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకునేలా ఆర్టీసి బస్సులు నడిపేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలకు 3 కిలో మీటర్లలోపు 144 సెక్షన్లు విధించి, జిరాక్స్ కేంద్రాలను మూసివేసినట్లు తెలిపారు. 15న ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటలవరకు పేపర్ 1 పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రంలోకి ఉదయం 830 గంటల నుండి 930 గంటల వరకు అనుమతించనున్నట్లు తెలిపారు. అలాగే పేపర్ 2 మధ్యాహ్నం 3 గంటల నుండి 5.30 గంటల వరకు పరీక్ష నిర్వహణ ఉంటుందన్నారు. అభ్యర్థులను మధ్యాహ్నం 130 గంటల నుండి 2.30 గంటల వరకు పరీక్ష కేంద్రంలో అనుమతించనున్నట్లు తెలిపారు.

#### పరీక్ష కేంద్రాల భారీ బందోబస్తు

సిద్దిపేట పట్టణంలో ఈనెల 15, 16 తేదీల్లో జరిగే గ్రూపు 2 పరీక్షకు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసినట్లు సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ తెలిపారు. పట్టణంలోని 37 పరీక్ష కేంద్రాల్లో భారీ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గురువారం సిపి కార్యాలయంలో పరీక్ష కేంద్రాల బందోబస్తుపై పోలీసు అధికారులకు దిశ, నిర్దేశం చేశారు. ఈసందర్భంగా సిపిమాట్లాడుతూ బయోమెట్రిక్ సిస్టమ్‌తో పూర్తి పారదర్శకంగా పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## గుప్తనిధుల కోసం పూజలు



**ప్రజాపక్షం/రాయపర్తి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం లోని వెంకటేశ్వర పల్లి గ్రామంలో 700 సంవత్సరాల చరిత్ర కలిగిన కాకతీయుల కాలంనాటి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంతో పాటు పురాతన శివాలయం ఉంది. పంట పొలాల్లో గుప్త నిధుల కోసం కొందరు గుర్తు తెలియని వ్యక్తులు గురువారం అర్ధరాత్రి తవ్వకాలు జరిపి పూజలు చేశారు. పసుపు, కుంకుమ గుమ్మడికాయ, కొబ్బరికాయ నిమ్మకాయలతో పూజలు చేసి గుప్త నిధుల కోసం సుమారు 8 అడుగుల లోతున గొయ్యి తీసి పూజలు చేసినట్లు ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. గోయ్యిలో అంచేలంచెలాగా గుంత తీసి గుంత నుండి గుప్తనిధులు వెలికి తీసుకున్నట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు. సంఘటన స్థలంలో గోయి పక్కనే పాత కుండా సంబంధించిన పెంకులు ఉండడంతో కుండలో గుప్త నిధులు దొరికినట్లు గ్రామస్తులు మాట్లాడుకుంటున్నారు. గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిగినట్లు సమాచారం తెలుసుకున్న గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకుని చూస్తున్నారు. గుప్తనిధుల కోసం ఆ ప్రాంతంలో రెండు మూడు చోట్ల తోవ్వకాలు జరిపినట్లు అన్నవాళ్ళు కనిపిస్తున్నాయి 8 ఫీట్ల మేర తొవ్విన గోవిలో పెద్దపెద్ద బండరాళ్లు సైతం పగలగొట్టిల కోసం తవ్వకాలు జరిపారు. ఈతవకాలలో అడుగుభాగం లో గుప్తనిలు దాచిన కుండా అవశేషాలు దానికి సంబంధించిన మూత ఉండడంతో నిధులు దొరికినట్లు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. పురాతన ఆలయాలు ఉండడంతో చుట్టుపక్క ప్రాంతాలలో గుప్త నిధులు ఉంటాయని దీని సమాచారంతో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు గుప్త నిధుల కోసం అర్ధరాత్రి తవ్వకాలు జరిపి గుప్తనిధులను స్వాహా చేశారని పలువురు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. గుప్తనిధుల కోసం పూజలు చేయడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అత్యంత పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే

**ప్రజాపక్షం / వరంగల్ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను అత్యంత పారదర్శకంగా చేపట్టి ఈ నెల 31 లోగా పూర్తి చేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన ఇందిరమ్మ నోడల్ అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులకు నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ సమావేశంలో నగర మేయర్ గుండు సుధారాణి, శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, జూమ్ మీటింగ్ ద్వారా ఎం ఎల్ ఏ కేఆర్ నాగరాజు లతో కలిసి మంత్రి కొండ సురేఖ జూమ్ మీటింగ్ ద్వారా హైద్రాబాద్ నుండి పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆత్మగౌరవంతో బతకాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో నీడలేని పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని అన్నారు. మంత్రి శాయంపేట కు చెందిన ఇందిరమ్మ కమిటీ సభ్యుడైన శివ అనే వ్యక్తితో జూమ్ మీటింగ్ ద్వారా ఇందిరమ్మ ఇళ్ల వివరాల సేకరణ తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వివరిస్తూ జిల్లాలో గత జనవరి మాసంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో జిల్లాలో 2 లక్షల 33 వేల 332 మంది మహిళలు ఇందిరమ్మ ఇళ్ల కొరకు దరఖాస్తు చేసుకున్నారని, ప్రభుత్వ నిబంధన ప్రకారం జిల్లాలో గ్రామపంచాయతీ, మున్సిపల్ స్థాయిలలో మొత్తం 393 ఇందిరమ్మ కమిటీలను, కమిటీలో ఏడుగురు సభ్యులతో నియమించడం జరిగిందన్నారు. జిల్లాలోని 11 మండలాల్లో 325, వర్ధన్నపేట మున్సిపాలిటీలో 12, నర్సంపేట్ మున్సిపల్ పరిధిలో24, జి డబ్ల్యు ఎం సి వరంగల్ జిల్లా పరిధిలోని డివిజన్లో 32 కమిటీలను ఏర్పాటు చేశామని అన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న, ఫుడ్ సెక్యూరిటీ కార్డు గల, సొంత ఇంటి స్థలం ఉన్నవారికి, ఇల్లు లేని వారికి, గుడిసె, ఎ సి టైల్ రూఫ్ కచ్చా ఇల్లు గల వారికి, అద్దెకు వారికి, ఒంటరి మహిళ, భర్త చనిపోయిన మహిళలకు ప్రాధాన్యత క్రమంలో మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈనెల 16 నుండి 31 లోగా సర్వే పూర్తి చేసేలా చర్యలు పటిష్ట చేపట్టడం జరిగిందని, ప్రతి సర్వేయర్ రోజుకు 25 చొప్పున 15 రోజుల్లో 500 గృహాలను సర్వే చేసేలా మొత్తం 619 సర్వేయర్లను నియమించడం జరిగిందన్నారు. సర్వే చేసే గ్రామంలో కనీసం మూడుసార్లు టామ్ టామ్ చేయిస్తున్నామని, యాప్ లో ఖచ్చితత్వంతో కూడిన వివారాలు నమోదు జరిగేలా ఎంపీడీవో, ఎంపీవో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు పర్యవేక్షిస్తారన్నారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 16వ తేదీ నుండి 31 వరకు నిర్వహించే ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను పూర్తి పారదర్శకంగా చేపట్టాలన్నారు. వరంగల్ మహా నగరక పాలక సంస్థలోని 66 డివిజన్లలో వార్డ్ ఆఫీసర్లకు యాప్ లో వివరాల నమోదుపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. కచ్చితంగా సమాచారం సేకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ నీడలేని వారికి నీడ కల్పించడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని చేపట్టిందని, ఒకవైపు లబ్ధిదారుల ఎంపిక మరోవైపు ఇళ్ళ నిర్మాణం ఏకకాలంలో కొనసాగించేలా అవసరమైన కార్యచరణ రూపొందించడం జరిగిందన్నారు. లబ్ధిదారుల ఎంపిక విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిష్పక్షపాతంగా ఇందిరమ్మ కమిటీల ద్వారా న్యాయం చేసేలా సంపూర్ణంగా సహకరిస్తామన్నారు. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులైన వారందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడమే లక్ష్యంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు . వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు జూమ్ మీటింగ్ ద్వారా మాట్లాడుతూ గూడు లేని వారికి నీడ కల్పించాలని ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. తన నియోజకవర్గంలో అర్హులైన అత్యంత పేదవారికి పారదర్శకంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా అధికారులకు ప్రజా ప్రతినిధుల ద్వారా పూర్తిగా సహకారం అందిస్తామన్నారు. నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజిత,జి డబ్ల్యు ఎం సి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీవాకడే ఉన్నారు.



## బాధిత కుటుంబానికి చేయూత

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని బమ్మెర గ్రామానికి చెందిన దేవసాని రామకృష్ణ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో శుక్రవారం అమ్మచారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆ కుటుంబానికి ప్రముఖ వ్యాపారవేత్త తాళ్లపెల్లి భవాని, చంద్రశేఖర్ పెళ్లిరోజు సందర్భంగా బియ్యం, నిత్యావసర వస్తువులు అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, కార్యదర్శి హరీష్, ప్రతినిధులు వర్రె కుమారస్వామి, రాపోలు రాము, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విశ్వబ్రాహ్మణ కుటుంబానికి చేయూత



**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండల కేంద్రానికి చెందిన నిరుపేద విశ్వ బ్రాహ్మణ కుటుంబానికి చెందిన మారోజు శంకరాచారి (అంధుడు), సునీత దంపతుల కుమార్తె అఖిల వివాహానికి రూ.20వేల ఆర్థిక సహాయం మండల స్వర్ణకార సంఘం సభ్యులు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు శ్రీపాద ఉప్పలాచారి, వెంకటాచారి, ముత్తోజు రాజు, భానుచందర్, దామోదర సత్య,ం శ్రీపాద రాములు, మారోజు బిక్షపతి, మారోజు ఉపేంద్ర చారి, మోహనచారి, పెందోట రవీంద్రచారి, సోమేశ్వరాచారి, శివతేజ, అజ్, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ స్కూలులో గ్రాండ్ ఫినాలే



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:**గ్రేటర్ వరంగల్, కాజీపేటలోని నారాయణ ఈటెక్నో పాఠశాలలో పాఠశాల జోనల్ స్థాయి ఎం.ఈ.సీ (మాక్)ల ఫైనల్ పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిట్ రిటైర్డ్ ప్రొఫెసర్ డా. రామచంద్రారెడ్డి హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా జోనల్ డీజీఎం రిజ్వాన్ ఇమ్రాన్ మాట్లాడుతూ ఎదుటివారు చెప్పేది విద్యార్థులు శ్రద్ధగా వినాలని అపుడే మాట్లాడే నైపుణ్యాలను మెరుగుపరచడానికి సహాయపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్,డీకి చెందిన అనిల్‌కుమార్, స్వామి, జోనల్ క్లస్టర్ ప్రిన్సిపల్ ములుపోజు శ్రీనివాసచారి, జోనల్ కో ఆర్డినేటర్‌లు సాయికృష్ణ, శ్యామల, శిరీష, ప్రిన్సిపల్‌లు తెజావత్ అనిత, అలేఖ్య, ఫర్హాన, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్‌యార్డ్ తనిఖీ

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జిల్లా కేంద్రంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉన్న వివిధ గోదాంలను జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనగామ మార్కెట్లో ఉన్న వివిధ గోదాంలు సందర్శించడం జరిగిందని, గోదాంలో ఉన్న సరుకు గురించి సివిల్ సప్లై గోదాంల గురించి, ప్యాడీ క్లీనర్, డ్రయర్ మిషన్ గురించి పూర్తి వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ఏమైనా ఇబ్బంది ఉంటే తమకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంవో నరేందర్, ప్రత్యేకశ్రేణి కార్యదర్శి శ్రీనివాస్, సూపర్‌వైజర్లు శ్రీనివాస్, నాగార్జున, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వివరాల నమోదులో జాగ్రత్తగా ఉండాలి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ఇందిరమ్మ ఇళ్ల సర్వే వివరాల నమోదులో జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని పెంబర్తి గ్రామ పంచాయితి పరిధిలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వేయర్లు సర్వే చేస్తున్న తీరును, దరఖాస్తుదారుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదుచేసే విధానం క్షుణ్ణంగా పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిమ్మ ఇళ్ల సర్వే వివరాల నమోదులో జాగ్రత్తగా వ్యవహరించాలని, ఎటువంటి నిర్లక్ష్యం తగదని. ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా అనుసరించాలని, దరఖాస్తుదారుల వివరాల సేకరణలో ఖచ్చితత్వం పాటించాలని సర్వేయర్‌లకు సూచించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ధర్మకంచలో గల మినీస్టేడియంలో జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడా పోటీల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ ఈనెల 16 నుంచి 21 వరకు నిర్వహించే జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని, మౌళిక వసతులను కల్పించాలని, పారిశుధ్య నిర్వహణలో భాగంగా చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలన్నారు. జేసీ వెంట డిప్యూటీ సీఈవో సరిత, డీవైఎస్‌వో వెంకట్‌రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న భూపాలపల్లి

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** నేడు భూపాలపల్లి నియోజకవర్గంలో రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ పర్యటించనున్నారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లిలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భూపాలపల్లి నియోజకవర్గంలో రూ.206 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. ఉదయం 11 గంటలకు మంత్రులిద్దరూ హైదరాబాద్ లోని బేగంపేట ఎయిర్ పోర్టు నుండి ప్రత్యేక చాపర్ లో బయలుదేరుతారు. ఉదయం 11:40 గంటలకు రేగొండ మండలం రామన్నగూడెం గ్రామ శివారులో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన హెలీ ప్యాడ్ వద్ద దిగి, అక్కడి నుండి మధ్యాహ్నం 12 గంటలకు భాగిర్థిపేట ఆర్చి వద్ద రూ.50 కోట్లతో ఏర్పాటు చేసిన బుద్దారం కొడవటంచ గ్రామం వరకు బీటీ డబుల్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ మరియు సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. మధ్యాహ్నం 12:15 గంటలకు భూపాలపల్లిలో రూ.15 కోట్లతో 50 పడకల ఆయూష్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. మధ్యాహ్నం 12:30 గంటలకు రూ.130 కోట్లతో మెడికల్ కాలేజీ బిల్డింగ్ కాంప్లెక్స్ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. మధ్యాహ్నం 12:45 గంటలకు రూ.13 కోట్లతో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 3వ అంతస్తులో గదుల నిర్మాణం పనులకు శంకుస్థాపన అనంతరంవంద పడకల ఆసుపత్రిలో రివ్యూ, అంబేద్కర్ సెంటర్ లో ప్రజా పాలన విజయోత్సవ సభ (పబ్లిక్ మీటింగ్) కు మంత్రులు రానున్నట్లు తెలిపారు. అనంతరం మొగుళ్ళపల్లి మండలానికి 108 అంబులెన్స్‌ను ప్రారంభిస్తారు. అనంతరం మధ్యాహ్నం 1:30 గంటలకు రూ.4 కోట్లతో భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ నుండి కేటీకే 2 ఇంక్లైన్ వరకు బీటీ రోడ్డు మరియు సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. మధ్యాహ్నం 1:45 గంటలకు భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ లో ప్రజా పాలన విజయోత్సవ సభ (పబ్లిక్ మీటింగ్)లో పాల్గొంటారని ఎమ్మెల్యే వివరించారు. అనంతరం అక్కడి నుండి బయలుదేరి హైదరాబాద్ కు వెళ్లనున్నారన్నారు. ఈ సమావేశంలో టిపిసిసి సభ్యులు చల్లూరి మధు, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, సాంబమూర్తి, అప్పం కిషన్, బీర్తి పృథ్వీరాజ్, కౌన్సిలర్లు ముంజాల రవీందర్, దాట్ల శ్రీనివాస్, సిరుప అనిల్, చల్ల రేణుక, భూపాలపల్లి మండల రూరల్ అధ్యక్షుడు రామచంద్రయ్య తోట రంజిత్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్ళకు సత్యనారాయణ పీఠం బహుకరణ

**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళకు గణపురం మండల కేంద్రానికి చెందిన కత్తెర సుగుణ, సాంబయ్య దంపతులు సత్యనారాయణ స్వామి పీఠం ను బహుకరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి సత్యనారాయణ స్వామి పీఠం అందజేసిన సుగుణ, సాంబయ్య దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ సమీపంలో శుక్రవారం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం స్థానిక ఓబిర్యాని సెంటర్ లో పనిచేస్తున్న శివ అనే వ్యక్తి, వెంకటాపురం మండలం వెళ్తుర్లపల్లి గ్రామానికి చెందిన కడారి అనిల్ ల ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు 108 వాహనం ద్వారా క్షతగాత్రులను ములుగు సామాజిక ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

## నేడు మహా దివ్య పడిపూజ

**ప్రజాపక్షం/గణపురం:**శనివారం గణపురం మండల కేంద్రంలో మహా దివ్య పడిపూజ నిర్వహించనున్నారు.కార్యక్రమ నిర్వాహకులు సూర్యదేవర కార్తీక్ కన్నె స్వామి ఆధ్వర్యంలోఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం 10 గంటలకు మహదివ్య పడిపూజ కార్యక్రమం ప్రారంభం కానుంది. హనుమకొండ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు గురుస్వామి శ్రీ శ్రీ పద్మనాభ శర్మ గురుస్వామి పడిపూజ నిర్వహించనున్నారు.అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పడి దాత సూర్యదేవర కార్తిక్ కన్నె స్వామి తెలిపారు.

## విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాలి

ప్రజాపక్షం/ధర్మసాగర్:కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యం ఉపాధి ఇళ్లు అవకాశాలు కల్పించాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు కోట్టే ఏపోబు అన్నారు.హనుమకోండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రములో శుక్రవారం ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు రెండవ జరుకు రిలే నిరహార దిక్షలు చేరుకున్నయి.ఈసందర్భంగాధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు కోట్టే ఏపోబు మాట్లా డుతూ,విశారదన్‌మహారాజ్ పిలుపు మేరకు ధీక్షలు చేయటం .జరుగుతుందని అన్నారు.ప్రజలకు : కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యం ఉపాధి ఇళ్లు అవ కాశాలు కల్పించాలని ప్రభుత్వని డిమాండ్ చేస్తు న్నమని అన్నారు. మాదాసి కుమారస్వామి, ప్రమిణ్, బిక్షపతి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## 14న గోపా సర్వసభ్య సమావేశం

ప్రజాపక్షం/జనగామ టౌన్: గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ గోపా జనగామ జిల్లా సర్వసభ్య సమావేశం ఈనెల 14న స్థానిక కెమిస్ట్రీ భవన్‌లో నిర్వహించడం జరుగుతుందని గోపా కార్యదర్శి గూడ రాజబోస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధ్యక్షుడు మేకపో తుల ఆంజనేయులుగౌడ్ అధ్యక్షతన జరిగే మహా సభలో జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష, కార్య దర్శులు పాల్గొని విజయవంతం చేయాలని కోరా రు. ఎన్నికల కమిటీ సభ్యులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్రెముల యాదగిరిగౌడ్, చెక్కిళ్ల మధుసూధన్ గౌడ్, వ్యవస్థాపక అధ్యక్షుడు కన్న పరుశరాములు గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కమిటి నూతన కార్యవర్గం ఎన్నిక జరిపి ప్రకటిస్తారని ఆయన తెలిపారు.

## ఏకసభ్య కమిషన్‌కు వినతులు సమర్పించాలి

ప్రజాపక్షం/జనగామటౌన్: ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఏకసభ్య కమిషన్ ఈనెల 19న విచారణ కమిషన్ డా. జస్టిస్ షమీమ్ అఖ్తర్ షెడ్యూల్ కులాల ఉపవర్గీకరణపై వివరణా త్మక అధ్యయనం కోసం జిల్లా పరిధిలో బహిరంగ విచారణకు హన్మకొండకు రానున్నారని జిల్లా కలె క్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్సీ కులసంఘ నాయకులు హన్మకొండ కలెక్టర్ కార్యాలయంలో హాజరై వినతులను ఇవ్వాలని కోరారు.

## చిన్నారికి ఆశీర్వాదం

ప్రజాపక్షం/దేవరుప్పుల:జిల్లా కేంద్రంలోని భ్రమ రాంబ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన దేవరుప్పుల మండ లంలోని రామచంద్రాపురం గ్రామ మాజీ సర్పంచ్ నాగంపెల్లి భిక్షమ్మ, మైస రావు మనువరాలి నూతన వస్త్రఫల పుష్పాలంకరణ మహోత్సవ వేడు కకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది. వారి వెంట బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశం, మండల పార్టీ ప్రధా కార్యదర్శి చింత రవి, మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య, జిల్లా యువజన నాయకులు కోతి ప్రవీణ్, ముత్యాల అరవింద్, గ్రామపార్టీ అధ్యక్షుడు దరగాని మల్లేష్, కైరక శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

## నల్ల శ్రీరాములు నివాళి

ప్రజాపక్షం/దేవరుప్పుల: మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్‌యువజన నాయకుడు చింత శ్రీకాంత్ (25) బైక్‌పై వెళ్తుండగా ప్రమాదవశాత్తు చెట్టుకు ఢీకొని మృతిచెందారు. శుక్రవారం జన గామ ఏరియా ఆసుపత్రికి తరలించగా కాంగ్రెస్ దేవరుప్పుల మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు శ్రీకాంత్ పార్థీవదేహానికి నివాళులర్పించారు.

# అందర్నీ ఆకట్టుకున్న గౌతమ్ సన్మానం

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్రకౌన్సిల్‌మెంబర్‌గా ఎన్నికైన ప్రముఖ పీడియాట్రిషన్, డయాబెటాలజిస్ట్ వైద్యం గౌతమ్ ను అఖిల భారత హనుమకొండ జిల్లా కమిటీ ఘనంగా సన్మానించింది. హనుమకొండలోని అభయ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో వైద్యం గౌతమ్ కు హనుమకొండ జిల్లా కమిటీ అధ్యక్షులు బచ్చు ఆనందం పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపి, శాలు వాతో ఘనంగా సన్మానించారు. అలాగే పద్మశాలి సంఘ పెద్దలు, ప్రజా ప్రతినిధులు గౌతమ్ ను సన్మానించి శుభా కాంక్షలు తెలియజేశారు. వారితోపాటు అభయ హాస్పి టల్ వైద్య సిబ్బంది శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్,అఖిల భారత



పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వాడ్నాల నరేం దర్, రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆడెపు రవీందర్, ప్రధాన కార్యదర్శి కేదాసి వెంకన్న, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పోరండ్ల కృష్ణ ప్రసాద్, ఉపాధ్యక్షులు నల్ల సత్యనారా యణ, వెంగళ వేణుగోపాల్, మీడియా కోఆర్డినేటర్ పులి కంటి రాజేందర్, సత్కూరి సంతోష్, గైని సత్యనారా యణ, గాదే ధనుంజయ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కిట్స్‌లో విజయవంతంగా ఒక్క రోజు వర్క్‌షాపు

ప్రజాపక్షం/హసన్‌పర్తి: వరంగల్ కిట్స్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఎంబీఏ విభాగం కాకతీయ ఇన్స్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ వరంగల్ కిట్స్ ఎంబీఏ స్టూడెంట్.. క్లాస్ రూమ్ టూ కార్పోరేట్ అనే అంశంపై ఒక్క రోజు వర్క్‌షాపును విద్యార్థులు, అధ్యాపకుల సాంకేతిక మేనేజ్‌మెంట్ నైపుణ్యాభివృద్ధి సామర్థ్యాల కోసం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అశోక్‌రెడ్డి తెలిపారు. ముఖ్యఅతిథిగా గ్లోబల్ ట్రైనర్, విజిటింగ్ ప్రొఫెసర్ రమేశ్ వేముగంటి ప్రసంగించారు. ముఖ్యఅ తిథి, కార్పోరేట్ ట్రైనర్, విజిటింగ్ ప్రొఫెసర్ రమేశ్ వేముగంటి మాట్లాడుతూ.. ప్రశ్నించే తత్వం ఉన్న వారు నిరంతరం పోరాట పటిమ, సాధన, డిజిటల్ ఆలోచన లతో కూడిన మేనేజ్‌మెంటు పరిజ్ఞానం, వ్యాపార చదుర తతో విద్యార్థులను రేపటి గ్లోబల్ ప్రొఫెషనల్ మేనేజ ర్లుగా తీర్చిదిద్దడం ఈ వర్క్‌షాపు లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా మాజీ రాజ్యసభ ఎంపీ, కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ లక్ష్మీ కాంతరావు, కోశాధికారి నారాయణ రెడ్డి, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే, కిట్స్ వరంగల్ అడి షనల్ సెక్రెటరీ సతీష్‌కుమార్ కళాశాల కోసం విద్యా ర్థులు, అధ్యాపకుల సాంకేతిక యాజమాన్య మెళకువలు విజయవంతం నిర్వహించడం పట్ల ఎంబీఏ అధ్యాపక సమన్వయకర్తల బృందాన్ని అభినందించారు. ఈ కార్య క్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వేణుమాధవ్ ఈ వర్క్‌షాపు ప్రయోజనం కోసం విజ్ఞాన యోగ్యమైన సమాచారం, దూరదృష్టితో కూడిన ప్రదర్శన అన్నారు. ఈ కార్యక్రమంలో కిట్స్ వరంగల్ ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ సురేందర్, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, పీఆ ర్ఓ డాక్టర్ ప్రభాకరచారి తదితరులున్నారు.

## భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేస్తాం

ప్రజాపక్షం/సంగెం : సంగెం మండలంలోని వివిధ గ్రామాల్లో గ్రీన్ ఫీల్డ్ హైవే ల్యాండ్ కోసం రైతులు ఇస్తున్న పంట భూములకు ప్రభుత్వ పరమైన నష్టపరిహా రాన్ని అందించి రైతులకు న్యాయం చేస్తామని వరంగల్ ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి అన్నారు. కాగా సంగెం మండలం లోని తిమ్మాపూర్, చింతలపల్లి గ్రామాలకు చెందిన రైతులు సంగెం తహసీల్దారుతో కలిసి వరంగల్ ఆర్డీవో సత్యపాల్‌రెడ్డిని కలిసి రైతుల సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. 80 మంది రైతు లకు చెందిన సర్వే నంబరు 124, 125, 135, 138లకు సంబంధించిన సుమారు 140 ఎకరాల భూమి గ్రీన్ ఫీల్డ్ హైవే ల్యాండ్ కింద భూములు కోల్పో తున్న రైతులకు నష్టపరిహారం అందించడానికి జిల్లా కలె క్టర్ సర్వేల ఆధారంగా రైతులకు చెల్లిస్తామన్నారన్నారు. అలాగే గత ప్రభుత్వంలో నష్టపోయిన రైతులకు ఒక్క ఎకరానికి సుమారు రూ. 6 నుంచి 12 లక్షలు అందచే సినట్లు సమాచారం ఉందన్నారు. జిల్లా కలెక్టర్‌తో సమీక్ష చేస్తున్నామని రైతులకు నష్టపరిహారం మూడంత లుగా అందే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో సంగెం మండల తహసీల్దారు గణిపాక రాజ్‌కు మార్, చింతలపల్లి, తిమ్మాపూర్ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పాలఉత్పత్తిలో పోటీగా ఉండాలి

ప్రజాపక్షం / వేలేరు : రైతులు పాడిపశువుల పెంకంతో పాటు పాలుత్పత్తిలో కూడా పోటీతత్వం ఉండడం వలన పల్లెలు పట్టనాలు ఆరోగ్యవంతమైన జీవితాలను గడుపు తారని జిల్లా పశుగణాధికారి వి రఘుబాబు అన్నారు శుక్రవారం హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని మద్దెగూడెం గ్రామంలో వేలేరు పశువైద్యాధికారి డా.సోముల రణధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన పశువైద్య శిబిరం మేలుజాతి దూడల ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ,మరియు పశుసంవర్ధకశాఖ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి వి రఘుబాబు హాజరైమాట్లాడారు మండలంలోని రైతులు పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్సను ఉచితం గానే నిర్వహించడంతోపాటు ఆడదూడలు పుట్టే లింగని ర్ధారణ చేసిన వీర్యం అందుబాటులో ఉందని దీనిని పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ రైతులు పాల ఉత్పత్తిలో పోటీతత్వం ఉండడంవలన నాణ్యమైన పాలు దొరకడంతో పల్లెలు పట్టణాల ప్రజలు ఆరోగ్యం గా జీవిస్తారని కొనియాడారు.కార్యక్రమంలో డా.వి రఘుబాబు,డా.ఎస్ రణధీర్‌రెడ్డి,ఏరియా గోపాల మిత్రసూపర్‌వైజర్ వై రాజేశ్వర్‌రావు,గోపాలమిత్రులు ఎన్ సందీప్,ఎండి ఆయాస్,ఎస్ భిక్షపతి,జి రజాక్,వై అనిల్,జగ్గుమల్,రాజు గ్రామపాడిరైతులు పాల్గొన్నారు.

## కడియం చొరవతో ఆగిన నీటి వృథా

ప్రజాపక్షం/రఘునాథపల్లి: మండలంలోని అశ్వరావు పల్లి రిజర్వాయర్ కెనాల్ కాల్వ నుండి చీటకోడూర్ వైపు వెళ్లే కెనాల్ కాలువ మంగల్‌బండ తండా సమీపంలో తెగి నీరు వృధాగా పంట పొలాలలో నుండి వెళుతూ రైతులకు తీవ్ర పంట నష్టం జరుగుతున్న విషయాన్ని ఖిలాషాపురం గ్రామానికి చెందిన రైతులు స్టేషన్‌ఘన పూర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కడియం కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే కడియం శ్రీహరి స్పందించి ఇరిగేషన్ శాఖకు చెందిన ఎస్ఈ సుధీర్‌బాబుతో ఫోన్‌లో మాట్లాడుతూ అశ్వరావుపల్లి రిజర్వాయర్ కెనాల్ కాలువ మరమ్మత్తు పనులు చేపట్టి వృథాగా పోతున్న నీటిని చీటకోడూరు రిజర్వాయర్‌కు మళ్లించా లని చెప్పడం జరిగింది. ఇరిగేషన్ అధికారులు వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టి కెనాల్ కాల్వ నుండి వృథాగా పోతున్న నీటిని చీటకోడూరు రిజర్వాయర్ లోకి వెళ్లేవి ధంగా ఇంజనీరింగ్ అధికారులు మరమ్మత్తు పనులు పూర్తి చేయడం జరిగింది. దీంతో అశ్వరావుపల్లి రిజర్వా యర్ నుండి చీటకోడూరు రిజర్వాయర్‌లోకి నీరు సాఫీగా వెళ్తుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యే కడియం శ్రీహరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## బొద్దు కరుణాకర్‌కు ఐఎఎల్ నాయకుల నివాళి

ప్రజాపక్షం/హనుమకొండటౌన్ : ఇండియన్ లాయర్స్ అసోసి యేషన్ సభ్యులు, మాజీ సిపిఐ ఎమ్మెల్యే బొద్దు అబ్రహం కుమా రుడు బొద్దు కరుణాకర్ మృతి పట్ల ఐఎఎల్ నాయకులు నివాళులు అర్పించి కరుణాకర్ కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. శుక్రవారం జిల్లా కోర్టు ఆవరణలో జరిగిన ఐఎఎల్ సమావేశంలో తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు దుస్సా జనార్ధన్ పాల్గొని మాట్లా డుతూ కరుణాకర్ మృతి ఐఎఎల్‌కు తీరని లోటు అని, ఆయన మృతికి జిల్లా ఐఎఎల్ పక్షాన సంతాపం,ప్రగాఢ సానుభూతి తెలి యజేస్తున్నామని చెప్పారు.ఈ సమావేశంలో జిల్లా నాయకులు భీమనాథ్ శ్రీనివాస్, తోకల జితేందర్ రెడ్డి, బొద్దు జూలియస్ సీజర్,సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రి,గంధి గణేష్,కొత్తపల్లి చిరం జీవి,బిళ్లా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు సర్టిఫికెట్లు అందజేత

ప్రజాపక్షం / వేలేరు : వేలేరు మండలంలో సిఎంకప్ క్రీడాపోటీ లను గ్రామీణస్థాయి నుండి మండలస్థాయి క్రీడలు నిర్వహించగా ఈక్రీడాపోటీలలో గెలుపొందిన విజేతలకు శుక్రవారం మండలకేం ద్రంలోని రైతువేదికలో మండలస్పెషల్ ఆఫీసర్ మల్లయ్య అధ్యక్ష తన తహశీల్దార్ కోమి,ఎంఇఒ చంద్రమౌళి,ఎంపిఒ విమల తదిత రులు సర్టిఫికెట్లు అందించారు,ఈసందర్భంగా వారు మాట్లా డుతూ విధ్యార్థినీ,విధ్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించ డంవలన శారీరక ధృఢత్వాన్ని కలిగిఉండడమేకాకుండా క్రీడా స్పోర్ట్స్ అథారిటీ కోటాలో ఉద్యోగాలు సాధించవచ్చునని అన్నారు. కార్యక్రమంలో మండలస్పెషల్‌ఆఫీసర్ మల్లయ్య,ఎంఆర్ఒ కోమి, ఎంపిఒ విమల,ఎంఇఒ చంద్రమౌళి,డిఎస్ఎ సిఎం కప్‌మండలఇం చార్జ్ ప్రంత్,హెచ్ రాజన్న,ప్రిన్సిపల్ అజయ్,ఎస్‌జిఎఫ్ మండలసె క్రెటరి రాజేశ్వరి,హనుమకొండ జిల్లా కబడ్డి జాయింట్ సెక్రెటరి ఎండి సద్దాంహుస్సేన్,ట్రైనీ ఎస్సై అర్చన,తదితరులు పాల్గొన్నారు.

## విధులకు ఆటంకం కల్పించిన వ్యక్తిపై ఫిర్యాదు

ప్రజాపక్షం / వేలేరు : విధినిర్వహణలో బాగంగా మల్లికుదుర్ల గ్రామంలో గ్రామస్పెషల్‌ఆఫీసర్ రూపతో ఇందిరమ్మ ఇండ్ల సర్వేని ర్వహిస్తుండగా గ్రామానికి చెందిన సారంపల్లి రాకేష్‌రెడ్డి సర్వేజరు గకుండా తమవిధులకు ఆటంకం కలిగిస్తూ ఇబ్బందులకు గురిచే యడం వలన స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని గ్రామకా ర్యదర్శి ఎన్ వెంకటేష్ తెలిపారు ఇట్టివిషమై ఎస్సై ఎ సురేష్‌ను వివ రణకోరగా రాకేష్‌రెడ్డి కేసునమోదు విషయంలో దర్యాప్తుచేసి కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రారంభం

ప్రజాపక్షం/జఫర్‌గఢ్: మండలంలోని ఓబులాపూర్, ముగ్దం తం డా పరిధిలో గల గ్రామాలలో ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో ఇల్లులేని వారికోసం పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు సర్వేను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లు లేనివారికోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడం జరు గుతుందని, ఇందిరమ్మ హౌసింగ్ యాప్ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు రావడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.

## టెన్త్ పరీక్షల్లో ప్రతిభ చాటాలి

ప్రజాపక్షం/జఫర్‌గఢ్: 2025మార్చిలో జరుగనున్న పదో తరగతి వార్షిక పరీక్షలలో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించాలని హిమ్మత్ నగర్ మాజీ సర్పంచ్ తాటికాయల అశోక్ అన్నారు. మండలంలోని హిమ్మత్‌నగర్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు వరంగల్ రోటరీ క్లబ్ వారి సౌజన్యంతో హిమ్మత్‌న గర్ గ్రామస్థుడు, వరంగల్ రోటరీ క్లబ్ జాయింట్ సెక్రెటరీ ముస్కు భాస్కర్‌రెడ్డి సహకారంతో ఆల్‌ఇన్‌వన్ పుస్తకాలను, పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు దామెర ఉపేందర్ తండ్రి పేరుమీద ఏర్పాటుచేసిన దామెర కొమురయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంగ్లీష్ స్టడీ మెటీరి యల్‌ను పంపిణీ చేయడం జరిగింది. మాజీ ఎంపీటీసీ యార నీలమ్మ సోమిరెడ్డి, జీహెచ్ఎం మంగ జయప్రకాశ్, ముస్కు తిరు మల్ రెడ్డి, వరంగల్ రోటరీ క్లబ్ అధ్యక్షుడు కురువెళ్ల రాజగోపాల్, కార్యదర్శి గంట వేణుగోపాల్, కోశాధికారి కృష్ణమోహన్, ఉపాధ్యా యులు కవిత, వెంకటస్వామి, మంజుల, ప్రశాంత ఉన్నారు.

# గంజాయి అక్రమ రవాణాదారులపై పిడి యాక్ట్



## జిల్లా ఎస్‌పి చెన్నూరి రూపేష్

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధిః** గంజాయి అక్రమ రవాణా దారులపై కఠిన చర్యలు తీసుకుంటామని అవసర మైతే పీడి యాక్ట్ నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ సి.హెచ్ హెచ్చరించారు. శుక్రవారం జహీరాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఇన్స్పెక్షన్ చేసిన అనంతరం ప్రెస్ మీట్‌లో మాట్లాడారు. గంజాయి అక్రమ రవాణా దారులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదలమని ఆయన స్పష్టం చేశారు. జహీరాబాద్ పట్టణములో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టామన్నారు. ట్రాపికు ఇబ్బంది కలగకుండా తోపుడు బండ్ల వ్యాపారులు రోడ్లపైకి రావద్దని ఆయన సూచించారు. నేరాల అదుపు కోసం పట్టణంలోని అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాలు, ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. జహీరాబాద్‌లో ట్రాపిక్ పోలీస్ స్టేషన్ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. నేరాల అదుపులో ట్రాఫిక్ నియంత్రణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు. జహీరాబాద్ పోలీస్ స్టేషన్లో సిబ్బంది కొరత నివారించేందుకు నూతనంగా 24 మంది కానిస్టేబుళ్లను నియమించామన్నారు. జిల్లా వ్యాప్తంగా 430 మంది నూతన కానిస్టేబులు నియమితులయ్యారన్నారు.

జహిరాబాద్ డివిజన్ పరిధిలోని సర్కిల్ కార్యాలయాలు ,పోలీస్ స్టేషన్ల పనితీరు చాల మెరుగ్గా ఉందన్నారు. రికార్డుల నమోదు నేరాల అదుపుకు పోలీసు అధికారులు సిబ్బంది కష్టపడి పనిచేస్తున్నారని ప్రశంసించారు. పనితీరు మరింత మెరుగు పరుచుకోవాలిలని సూచించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ ప్రెస్ మీట్‌లో డిఎస్పీ పి. రమ్మోహన్‌రెడ్డి, సిఐలు శివలింగం, హనుమంతు పట్టణ ఎస్సై కాశీనాథ్‌లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం

## కాంగ్రెస్ పార్టీకి నాయకులు సవాల్



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల కేంద్రంగా కాం గ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కంటారెడ్డి తిరుపతిరెడ్డి చేసిన వ్యాఖ్యలపై నిజాంపేట మండలంలో కాంగ్రెస్ పార్టీకి నాయకులు సవాల్ విసిరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 15 గ్రామ పంచాయతీ లు 7 ఎంపీటీసీలు గాను కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖా యమని ఘాటుగా స్పందించారు. పదేళ్ల పాలనలో ఒరగబెట్టింది ఏముందని ప్రజలే మిమ్మల్ని పక్కకు వెళితే మా పార్టీ గెలుస్తుందని తగల్వాలు పలుకుతున్నారని ఎద్దేవ్యచేశారు. టిఆర్‌ఎస్ పార్టీకి ఎంపీ ఎన్నికల లాగానే డిపాజిట్ కూడా దక్కదన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిక మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకా లతో అభివృద్ధిలో ముందుకు దూసుకెళ్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మారుతి, నసీరుద్దీన్, మసూద్, సత్య నారాయణ రెడ్డి, లింగం గౌడ్, మోహన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్యామల మహేష్, భూమా గౌడ్, రాజేందర్ గౌడ్, భూపతిరెడ్డి, రామచంద్రనాయక్, పాల్గొన్నారు.

# తునికి నల్ల పోచమ్మ హుండి లెక్కింపు



**ప్రజాపక్షం/కౌడిపల్లి :** మండల పరిధిలోని తునికి శ్రీ నల్ల పోచ మ్మ అమ్మవారి ఆలయం హుండీ ఆదాయం రూ.5 లక్షల, 98 వేల, 690 రూపాయలు వచ్చినట్లు ఉమ్మడి మెదక్ జిల్లా దేవాదా య అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆలయం వద్ద శుక్రవారం ఈవో రంగా రావు ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం 160 రోజుల కు సంబంధించి అధికారులు, పోలీసులు, రాజరా జేశ్వరి సేవాసమితి కామారెడ్డి ,భక్తుల సమక్షంలో హుండీ ఆదా యాన్ని లెక్కించాగా రూ.5 లక్షల, 98 వేల, 690 రూపాయలు ఆదాయం వచ్చినట్లు చెప్పారు. ఆదాయాన్ని దేవాదయ శాఖ బ్యాంక్ ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, మాజీ, ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ చారి, అలయ కమిటీ మాజీ చైర్మన్ చెల్ల మల్లేశం, ఆలయ సిబ్బందిరాజు, అశోక్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్రూమ్ ఇళ్లను పూర్తి చేసి వెంటనే ఇవ్వాలి

## బిజెపి డిమాండ్



**ప్రజాపక్షం/హుస్నాబాద్:** అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లను యుద్ధప్రాతిపాదికన పూర్తి చేసి లబ్దిదారులకు వెంటనే కేటాయించాలని భారతీయజనతపార్టీ ఎస్సీమోర్చ రాష్ట్ర నాయకులు బత్తులశంకర్ బాబు డిమాండ్ చేశారు. శుక్రవారం రాజారాజేశ్వరా ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అదారబాదరగా ఎన్నికల కోసం కొన్ని ఇళ్లను మాత్రమే పూర్తి చేసి మంత్రి హరీశ్ రావు చేతుల మీదుగా ప్రారంబోత్సవం చేసి కొంత మందికి మాత్రమే కేటాయించారని మిగిత వాటిని గాలికి వదిలేశారని అరోపించారు. కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మంత్రి దృష్టకి తీసుకుపోయి నేటికి ఏడాది గడిచిన వాటిపై శ్రద్ధ లేకపోవడం పేదలపై ఉన్నప్రేమ ఏమిటో అర్థమౌతుందని అన్నారు. గత ప్రభుత్వం చేసిన పనులను కాంగ్రేస్ ప్రభుత్వం చేయదాని ప్రశ్నించారు. డబుల్ ఇళ్లలోని మొత్తం 12 బ్లాకులు ఉండగా అందులో 7బ్లాకులు మాత్రమే పూర్తి చేసి అందులో మరో 5బ్లాకులు వదిలేసినారు. వాటిపై గతంలో ఎన్నో పరియ్యాలు అధికారుల దృష్టికి , ప్రజా ప్రతినిధుల దృష్టకి తెచ్చిన పట్టించుకునే నాధుడేలేదని లేదని అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన స్థానిక మంత్రి పొన్నం ప్రభకర్‌గౌడు పేదలపై దయతో మిగిత వాటిని పూర్తిచేసి పేదలకు పంపిని చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న ఆ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారేంటీలు,66మోసాలను తుంగలో తోక్కి సంబరాలు చేసుకుంటుంటే జనం నవ్వుకుంటున్నారని హేళనచేశారు. ఇచ్చిన 6గ్యారంటిల్లో మఖ్యమైన రైతురుణమాఫి సగం చేసిన ,మిగిత సగం ఎందుకు చేయడంలేదని ప్రశ్నించారు. రైతు బంధువు జాడలేదని అన్నారు. పట్టణంలోని అనేక సమస్యలు తిష్టవేసి ఉన్న మంత్రికి దృష్టి రావడంలేదని అరోపించారు. ఇప్పటికైన హుస్నాబాద్ పట్టణంలోని పేదలను దృష్టిలో పెట్టుకుని డబుల్ బెడ్రూం ఇళ్లను పూర్తిచేసి పేదలకు కేటాంయించేందుకు అధికారులను అదేశించాలని బత్తుల శంకర్‌బాబు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు రాంప్రసాదు, నారోజునరేశ్, పోలోజురాజేదర్, అనంతస్వామి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలన కోసం అందరూ కృషి చేయాలి

## దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి




**ప్రజాపక్షం/దుబ్బాక:** మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా యువత సమర శంఖం పూరించాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా దుబ్బాక నియోజకవర్గంలోని మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలో డ్రగ్స్ నిర్మూలించడానికి సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్, యాంటీ డ్రగ్స్ యూత్ ఫోర్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 2కే రన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించి యువత్‌తో కలిసి రన్ పోటీలో పాల్గొన్నారు. సమాజంలో ఒక చీడ పురుగు లాగా డ్రగ్స్ మహమ్మారి వచ్చి చొరబడిందని, కావున యువత మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలని కోరారు. మాదకద్రవ్యాల వాడకం వల్ల పచ్చని కుటుంబాలు పాడవుతున్నాయని పేర్కొన్నా రు. తర్వలోనే నియోజకవర్గంలో 5వేలమందితో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున కా ర్యక్రమం చేపడుతామన్నారు. డ్రగ్స్ మహమ్మారిని మన ప్రాంతంలోకి రాకుండా చూడల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ఆర్గనైజర్ తోట కమలాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ముక్కపల్లి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. అనంతర, దుబ్బాకలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 116 మందికి ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. దుబ్బాకలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలను ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులకు రుచితో కూడిన బోజనం అందించాలని సూచించారు.



# రూప్లతండాలో టీబీ వైద్యశిబిరం

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం రూప్లతండా పంచాయతీలో శుక్రవారం టీబీ వైద్యశిభిరాన్ని మండల ప్రభుత్వ వైద్యాధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తండాలోని 112మందిని పరిక్షలు చేయగా అందులో 25మందికి ఎక్స్‌రే తీయడం జరిగింది. 8 మందికి తెమడ పరిక్షలు నిర్వహించగా ఒక మహిళకు పాజిటీవ్‌గా నిర్ధారణ అయిందని తెలిపారు. ప్రభుత్వం నిర్వహించే వైద్య శిభిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిడోమియాలజిస్ట్ డాక్టర్ రాజేశ్వరి, డిప్యూటి డీఎంహెచ్‌ఓ డాక్టర్ సృజన, మండల వైద్యాధికారిని డాక్టర్ సాయిసౌమ్య, ఎంపీహెచ్‌ఈఓ శ్రీనివాస్,మహేశ్, ఎక్స్‌రే యూనిట్ సిబ్బంది, వైద్య సిబ్బంది ఉన్నారు.

# నేడు నర్సాపూర్‌కు మంత్రి కొండ సురేఖ రాక



**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ దేవదాయ అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ శనివారం నర్సాపూర్ కు వస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆ యన ఒక ప్రకటనలో తెలిపారు. నర్సాపూర్‌లో అర్బన్ పార్కును మంత్రి కొండ సురేఖ పర్యటిస్తారన్నారు. హత్నూర మండలం డా క్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని సంద ర్శించి విద్యార్థుల సమస్యలు తెలుసుకొని వారితో కలిసి భోజనం చేస్తారని ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు నాయకులు తరలిరావాలని ఆయన కోరారు.

# నూతన డైట్‌ను పండుగ వాతావరణంలో నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ కలెక్టర క్రాంతి వల్లూరు

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాలు,రెసిడెన్షియల్, కెజిబివి, పాఠశాలల్లో ఈ నెల 14వ తేదిన నూతన డైట్ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. సంగారెడ్డి జిల్లాలోని గురుకుల హస్టల్ విద్యార్థుల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలపై వివిధ శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కెజిబివి, రెసిడెన్సియల్ పాఠశాలల విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచిన నేపథ్యంలో 14 వ తేదీన జిల్లాలోని 146 వసతి గృహాల్లో నూతన డైట్ కార్యక్రమన్ని ప్రారంభించాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం గురుకుల హస్టల్ విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలను పెంచిందన్నారు. అదే విధంగా 16 సంవత్సరాల తరువాత ప్రభుత్వం కాస్మొటిక్ చార్జీలను 200 శాతం పెంచిందని పేర్కొన్నారు. గురుకుల విద్యార్థుల కోసం పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందన్నారు. విద్యార్థుల తల్లులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి వారి సమక్షంలో వేడుకలను ప్రత్యేకంగా నిర్వహించాలన్నారు. ప్రజా ప్రతినిధులను ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించాలని సూచించారు. వంట శాలలు పరిసరాలు, పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు కార్యక్రమ ప్రత్యేక అధికారులుగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రిన్సిపాల్స్ పిల్లల తల్లి తండ్రులకు సమాచార ఇచ్చి ఆహ్వానించాలని ఆదేశించారు. ప్రముఖులు వస్తారని లోటు పాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. భోజనం క్వాలిటీ ,క్వాంటీటీ పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా తల్లులకు వారి పిల్లల ఆహార అలవాట్లపై అవగాహన కల్పించడం , పౌష్టికాహారంపై శ్రద్ధ పెంచడం ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. అందుకే ఈ పండుగను పాఠశాలల లోనే కాకుండా విద్యార్థుల కుటుంబ సభ్యులు కూడా సంతోషంగా పాల్గొనేలా నిర్వహించాలని సూచించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడిన్షియల్ స్కూల్‌లో అంతర్జాతీయ విద్య ప్రమాణాలతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. మంత్రులు , పార్లమెంట్ సభ్యులు ఎమ్మెల్యేలు ,ఎమ్మెల్సీలు జోల్లా జోనల్ మండల స్థాయి అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మండల ప్రత్యేక అధికారులు ,తహసీల్దార్లు ఎంపిడిఓలు సంబందిత శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

### -ఎంఎల్‌ఏ డా.కవ్వంపల్లి సత్యనారాయణ



**ప్రజాపక్షం/బెజ్జంకి :** క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయాని మానకొండూర్ ఎంఎల్‌ఏ డా. కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వం బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సీఎం కప్ క్రీడల్లో భాగంగా గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్‌లు,బహుమతులను ప్రదానం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఆసక్తి గల క్రీడల్లో రాణించేందుకు సాధన చేయాలని సూచించారు.అనంతరం దాచారం గ్రామంలో ఈజీఎస్ నిధులతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులను స్థానిక నాయకుతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మెన్ పులి కృష్ణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,పార్టీ మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి,ఎంపిడివో ప్రవీణ్, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఎంఈవో మాహతి లక్ష్మి, ప్రాధానోపాధ్యాయులు రాములు,పంచాయితీ రాజ్ ఏఈ సమ్మయ్య,నాయకులు చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, అక్కరవేణి పోచయ్య,చేప్యాల శ్రీనివాస్ గౌడ్,బైరి సంతోష్, పులి సంతోష్,చెన్నారెడి పాల్గొన్నారు.

# కానిస్టేబుల్‌ల్లకు శిక్షణ

### వజ్రా వాహనం సేవలను వినియోగించుకోవాలి

### -జిల్లా ఎస్‌పి చెన్నూరి రూపేష్



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** సంగారెడ్డి జిల్లా ఎఆర్‌హెడ్ క్యార్టర్స్ నందు శుక్రవారం నాడు కొత్తగా నియామకమైన ఎఆర్ సిబ్బందితో బాంబ్ డిస్పోజల్ టీంను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ పేర్కొన్నారు. ఈస ందర్భంగ ఎస్పీ మాట్లాడుతూ బాంబ్ డిస్పోజల్ టీం నందు విధులు నిర్వహించే సిబ్బందికి అన్ని రకాల సెక్యూరిటీ విధులు గురించి శిక్షణ తరగతులు నిర్వహించడం జరగుతుందని,సిబ్బంది ప్రతిఒక్కరు అన్ని రకాల విధుల గురించి తెలుసుకోవాలన్నారు. విఐపి ఏలాంటి కార్యకలాపాలను చేయాలన్నా ముందస్తుగా బాంబ్ డిస్పోజల్ టీం విఐపి వెళ్లే మార్గాన్ని ప్రసంగించవలసిన ప్రదేశాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతనే విఐపి కార్యకలాపాలు ప్రారంభం అవుతాయని అంతటి ప్రాధాన్యత కలిగిన విధులు నిర్వహించే బిడి టీం సిబ్బంది అన్ని రకాల భద్రత పరమైన విధులను గురించి తెలుసుకోవలసిన అవసరం ఎంతగానో ఉందన్నారు. విఐపి వద్దకు వెళ్లే ప్రతి వ్యక్తిని ఏ విధంగా చెక్ చేయాలని చెక్కింగ్‌కు వినియోగించే పరికరాల గురించి క్లుప్త ంగా వివరించడం జరుగుతుందన్నారు. వజ్రా వాహనాన్ని ఉపయోగించి స్మోక్ గ్రనేట్స్ ,రబ్బరు బుల్లెట్స్ ఏ విధంగా ఫైర్ చే యాలని ఎస్పీ స్వయంగా ఫైర్ చేసి చూపించడం జరిగింది.ఆర్.ఐలు రామరావు,రాజశేఖర్,రెడ్డిడానియల్,ఆర్ఎస్ఐమురళిదర్, ట్రైనర్ నారాయణ్‌రావు, బాంబ్ డిస్పోజల్ టీం సిబ్బంది ఉన్నారు.

## పరీక్షా కేంద్రాల పరిశీలన

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** మెదక్ పట్ట ణంలో గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించే పరీక్షా కేంద్రాలను ఆర్డిఓ రమాదేవి శుక్ర వారం పరి శీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డు తూ పరీక్ష సమ యం దగ్గర పడుతు న్నందున మెదక్ లో 11 పరీక్షా కేంద్రాలు సిద్ధం చేయ డంలో భాగంగా పరిశీలించడం జరిగిందన్నారు. గ్రూప్–2 పరీక్షా కేంద్రాలైన 1 గీతా హై స్కూల్ మోంబోజిపల్లి 2 ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికలు ఎమ్డికె 3 గీతా జెఆర్ కళా శాల ఎండికె4 సిద్ధార్థ్ జూనియర్ కళాశాలను తనిఖీ చేశామ న్నారు. ఆర్డిఓ వెంట తహసీ ల్దార్ లక్ష్మణ్ బాబు, సిబ్బంది లక్ష్మణ్, సం బంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మల్కి శ్రీకాంత్ కుటుంబానికి ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/కొమురవెల్లి:** బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజే ందర్‌రెడ్డి కొమురవెల్లి మండలంలోని తాపస్పల్లి గ్రామానికి చెందిన మల్కి శ్రీకాంత్ బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఇటీవల జాండీస్ వల్ల చనిపోవడం జరిగింది విషయం తెలుసుకున్న బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్‌రెడ్డి శుక్రవారం బాధిత కు టుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించి భరోసా కల్పిం చారు. రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో అనేక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని, తమ సేవా కార్యక్రమాలు పార్టీలకి అతీతంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్ర మంలో మాజీ యూత్ అధ్యక్షుడు పుట్ట కనకరాజు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు లకాడ బోయిన రమేష్, ములుగు బాబు, కంకణాల కిష్టయ్య, పుట్ట సాయిలు, మల్లయ్య పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియ

### మేనేజింగ్ డైరెక్టర్ పి.పి. గౌతమ్



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదలకు తమ స్వంత గృహాలు కల్పించడంలో ప్రభుత్వం కల్పిస్తున్నఅవకాశాలను నిజమైన లబ్దిదారు లకు గుర్తించి పారదర్శకంగా ఇందిరమ్మ మహిళలను అందజేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవా లని తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ పిపి గౌతమ్ జిల్లా కలక్టర్ క్రాంతి వల్లూరు స్పష్టం చేశారు. శుక్రవారం సంగారెడ్డి పట్టణం లోని చాకలి బస్తీ ,శివాజీ నగర్, మంజీరా నగర్, కాలనీలో మేనేజింగ్ డైరెక్టర్ పిపి గౌతమ్ జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పర్యటించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న లబ్దిదారుల వివరాలను మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్ నమోదు చేసే విధానాన్ని పరిశీలించారు. వారు స్వయంగా దరఖాస్తుల ఇళ్లను సందర్శించి వివరాలను అడిగి తెలు సుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి గౌతమ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందస్తున్న ఇందిరమ్మ గృహ ప్రణాళికలలో నిజమైన లబ్దిదారులను నిర్ధారించడమే ఈ పర్యటన ఉద్దేశం అన్నారు. పారదర్శకంగా అర్హులైన నిరుపేదల కుటుంబాలకు పథకం వర్తిస్తుందన్నారు. దరఖాస్తు దారుల నివాస ప్రాంతాలను సందర్శించి వారి ఆర్థిక స్థితి ,కుటుంబ పరిస్థితులు వంటి వివరాలు నేరుగా అడిగి తెలుసుకున్నారు. పీడీ బ్యాక్ ఆధారంగా ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకుంటుదని తెలిపారు. ఇళ్ల కోసం దరఖాస్తు చేసిన వారు తమ సమస్యలను నేరుగా ఉన్నతాదికారులకు చెప్పే అవకాశం లభించిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు లబ్దిదారులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి మాట్లాడుతూ ప్రజలతో నేరుగా సమావేశమవ్వడం ద్వారా వారి సమస్యలు ,అభ్యర్థనలు అధికారికంగా నమోదు చేయగలుగుతున్నామని ,అవసరమైన సహా యం అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పని సరిగా పాటించాలని ఏలాంటి పొరపాట్లకు తావు లేకుండా వివరాలను సేకరించి ఆన్లైన్ లో అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. ఇందిరమ్మ, ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఏమైనా సందేహాలు ఉంటే మున్సిపాలిటీ పరిధిలో వార్డు అధికారిని ,గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శిని సంప్రదించవచ్చన్నారు.ఈ అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ట్రైనీకలెక్టర్ మనోజ్, గృహనిర్మాణ సంస్థ జిల్లా మేనేజర్ పుష్ప లత, తహసీల్దార్ దేవదాస్, గృహనిర్మాణ సంస్థ డి.ఈలు ఏఈలు సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను అమలు చేయాలి



### స్థానిక ఎమ్మెల్యే చింతాప్రభాకర్

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** సంగారెడ్డి పక్కన సమగ్ర శిక్ష అబియాన్ ఉద్యోగుల రిలే నిరహార దీక్షలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి అడ్డుగోలు హామీలతో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి గద్దెనెక్కారు అని అన్నారు. 2023 సెప్టెంబర్ 13న వరంగల్ లో నిర్వహించిన దీక్షా శిబిరానికి అప్పటి టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి హాజరై మద్దతు తెలపడంతో పాటు తాము అధికారంలోకి వస్తే సమస్యలు పరిష్కరిస్తామని హామీఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాదైనా సమగ్ర శిక్ష అభియాన్ సమస్యలు పరిష్కరించడం లేదన్నారు. ఐక్యంలో రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. చిత్తు చిత్తుగా ఓడించాలన్నారు. రేవంత్ రెడ్డి చెప్తున్న అబద్దాలకు తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో బిఆర్ఎస్ పార్టీ తరపున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తాం గతంలో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే ప్రభుత్వం సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు రోడ్డున పడేసారని ఉద్యోగస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏతుల రేవంత్ రెడ్డి గా మేము సమర్థిస్తాం.. చెప్పుడు ఎక్కువ చేసుడు తక్కువ . సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని వారికి ఇచ్చిన హామీలు అమలు చేసినంత వరకు ప్రభుత్వంపై పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి మాజీ సీడిసి చైర్మన్ విజేందర్‌రెడ్డి, పట్టణ అద్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, కంది మండల పార్టీ అద్యక్షులు మదుసూదన్ రెడ్డి, ఎర్రోళ్ల చిన్న శ్రవణ్ రెడ్డి, విఠల్ జీవ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతారణంలో గ్రూప్–2 పరీక్షలు నిర్వహణ

### - ఒఎంఆర్ పద్ధతిలో పరీక్ష నిర్వహణ

### - జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** ప్రశాంత వాతారణంలో గ్రూప్–2 పరీక్ష జరిగేలా చూడాలని ఈ పరీక్ష ఈ నెల 15,16 తేదిలలో ఓ .ఎం,ఆర్ పద్దతిలో పరీక్ష నిర్వహించబడునని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. తెలంగాణ సర్వీస్ కమిషన్ గ్రూప్ 2 పరీక్షలను సాఫీగా జరిగేలా అందరూ సమిష్టిగా కృషి చేసి ప్రశాంత వాతావరణములో విజయ వంతంగా పరీక్షలను నిర్వహించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచిం చారు. జిల్లాలో 15,218 మంది అభ్యర్థులు టీజీపీఎస్సీ గ్రూప్ 2 పరీక్ష రాస్తున్నారని 8 రూట్లలో వీరి కోసం 41 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ,పిడబ్ల్యుడి అభ్యర్థుల కోసం ప్రత్యేక వీల్ చైర్స్ ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఏలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా పరీక్షల నిర్వహణ జరగాలన్నారు. రెండు రోజుల పాటు ఈ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు ఉదయం 8.30 గంటల వరకు మద్యాహ్నం పరీక్ష కోసం 1.30 గంటలకు పరీక్ష కేంద్రాలకు చేరు కోవాలన్నారు. నిర్దేశించిన సమయం తర్వాత పరీక్షా సమయానికి గంట ముందే గేట్లు మూసివేయునట్లు తెలిపారు. ఈ తర్వాత అభ్యర్థులెవరిని పరీక్షా కేంద్రం లోకి అనుమతించబడరన్నారు. అభ్యర్థులు నలుపు, నీలం బాల్ పాయింట్ పెన్నులు, పన్సిల్, ఏరేజర్, హాల్ టికెట్‌ను దానిపై అతికించిన పోటో ప్రభుత్వం జారీ చేసిన ఏదైన చెల్లుబాటు అయ్యే ఓరిజనల్ ఫోటో ఐడి కార్డుని మాత్రమే పరీక్ష హాల్‌లోకి తీసుకెళ్లాలని అన్ని సమాదానాలు బాల్ పాయింట్ పెన్ (నీలం/నలుపు) తో మాత్రమే వ్రాయలని సెల్ఫోన్ చేతి గడియారాలు, క్యాలుక్యులేటర్ తో పాటు ఏలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతి లేదన్నారు. ట్రాపిక్ దృష్టిలో ఉంచుకొని అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి సకాలంలో చురుకోవాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు అమర్చడం జరిగిందన్నారు. అభ్యర్థులు టీజీపిఎస్సీ సూచనలు పాటించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలన్నారు.

# ధర్మా గ్రహ దీక్ష వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/కొల్చారం:**ఉద్యోగ ఉపాధ్యాయులసమస్యలు పరిష్కరించాలని ప్రభు త్వాన్ని కోరిన తపస్ కూల్చారం మం డల అధ్యక్షులు సిద్దు. శుక్రవారం మండల వనరుల కేంద్రం వద్ద ధర్మ గ్రహ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఈ నెల 17 న ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే ధర్మాగ్రహ దీక్ష పోస్టర్ను మం డల విద్యాధికారి సత్యనారాయణరావు చేతులమీదుగా ఆవిష్కరింపజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల, జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

